**Eenadu**

# యువజన విధానంతో ఉద్యోగావకాశాలు

**విజయవాడ, న్యూస్‌టుడే:** యువజన విధానం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. సోమవారం పవిత్ర సంగమం వద్ద 'రెండంకెల వృద్ధి సాధన దిశగా వ్యూహాలు, కార్యాచరణ ప్రణాళిక, సంక్షేమం అభివృద్ధి, వృద్ధి అంశాలపై సదస్సు నిర్వహించారు. ప్రణాళికా శాఖ కార్యదర్శి సంజయ్‌గుప్తా పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి యనమల మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు కల్పించే వ్యవస్థలు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. రెండంకెల అభివృద్ధి సాధించటం లక్ష్యంగా ఆకర్షణీయ నగరాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని ఒక విధానపత్రం తయారు చేసి అమలు చేయాలనే ఆలోచన ఉందన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం అధిపతి కుటుంబరావు మాట్లాడుతూ 'సంతోష సూచి' వృద్ధి రేటు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అభివృద్ధిపై తీర్మానాన్ని వెలువరించారు.

## ఏటా 15 శాతం వృద్ధి రేటు

★ రాబోయే ఏడాది నుంచి ప్రతి సంవత్సరం 15 శాతం నమోదయ్యేలా కృషి

★ అభివృద్ధి, సంక్షేమాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ రెండంకెల సుస్థిర వృద్ధి

★ వ్యాపార అనుకూల రాష్ట్రాల్లో రెండో స్థానం నుంచి మొదటి స్థానంలోకి వచ్చేలా ప్రయత్నాలు

★ రెండేళ్లలో ప్రతి ఒక్క వ్యక్తి తలసరి ఆదాయం పెంపు

★ జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో అభివృద్ధి సూచికలను గమనించి అందుకు అనుగుణంగా వెనుకబాటుతనం నిర్మూలనకు కార్యాచరణ .